ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 12 జనవరి, 2025 | పేజీలు : 6


# పండుగ వేళ ప్రయాణం జాగ్రత్త



**ప్రజాపక్షం/చిట్యాల:** సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు పయనమైన వారు తమ ప్రయాణాలను సురక్షితం చేసుకోవాలి. సంక్రాంతి పండుగ వచ్చిందంటే 65వ నెంబర్ జాతీయ రహదారి హైదరాబాద్ నుండి విజయవాడ ఆ తరువాత ప్రాంతాల వరకు వాహనాలతో విపరీతమైన రద్దీ నెలకొని ఉంటుంది. తమ ప్రాంతాలకు త్వరగా చేరుకోవాలన్న ఆలోచనతో వాహనదారులు జాతీయ రహదారిపై వేగంగా దూసుకెళ్ళే ప్రయత్నంలో అనేక ప్రమాదాలకు గురౌతున్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో తమ సొంతూరులకు చేరుకుని తమ కుటుంబ సభ్యులతో పండుగను సంబురంగా చేసుకోవడమే లక్ష్యంగా ప్రయాణాలు కొనసాగాల్సిన అవసరాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలి. ప్రయాణంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా, అప్రమత్తంగా ఉన్నా వాహనాల రద్దీ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రహదారి వెంట పోలీసులు ఎన్ని ముందస్థు చర్యలు తీసుకున్నా మన జాగ్రత్తలో మనం ఉండాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణం చేసే వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెల్లవారు జామున ప్రయాణం చేసే వారు చలికాలం కావడంచేత పొగ మంచుతో జాగ్రత్తగా ఉండాలి. రోడ్డు మీద నిలిచి ఉన్న వాహనాల కారణంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాటిని గమనిస్తూ వాహనాలను నడపాలి. తిరుగు ప్రయాణంలో కూడా ఇదే రీతిలో ఉండే రద్దీని తట్టుకుని ఓపికగా ప్రయాణాలు చేయాల్సిన విషయాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలి.



**చిట్యాల మండలంలో హైవే 22 కి.మీః**

హైదరాబాద్ నుండి విజయవాడ, ఖమ్మం ఆపై ప్రాంతాలకు వెళ్ళాలంటే నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో 22 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామం నుండి వట్టిమర్తి శివారు వరకు రహదారి విస్తరించి ఉంది. గుండ్రాంపల్లి, వెల్మినేడు, పెద్ద కాపర్తి, చిట్యాల, వట్టిమర్తి గ్రామాల గుండా కొనసాగుతుంది. వెల్మినేడు, పెద్దకాపర్తి గ్రామాల దగ్గర రెండు బస్‌బేలను నిర్మించడం జరిగింది. వీటిని ప్రయాణీకులు విశ్రాంతి తీసుకోవడానికి వాడుకోవచ్చు. అలాగే ఆయా గ్రామాల దగ్గర 10 జంక్షన్లు ఉన్నాయి. ఈ జంక్షన్ల దగ్గర వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి.

**జిల్లాలో రహదారిపై ప్రమాద ప్రాంతాలుః**

యాదాద్రి భువనగరి,నల్లగొండ జిల్లాలో విస్తరించి ఉన్న జాతీయ రహదారిపై ప్రమాద ప్రాంతాలను జిల్లా పోలీసులు నిర్ధారించి ఆయా ప్రాంతాలలో కావల్సిన రోడ్డు ప్రమాద నివారణ చర్యలను చేపడుతున్నారు. ఈ ప్రమాద ప్రాంతాలను వాహనదారులు ఖచ్చితంగా గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం, ఖైతాపురం, ధర్మోజిగూడెం, పంతంగి, పిట్టంపల్లి, చిట్యాల మండలం గుండ్రాంపల్లి, వెల్మినేడు, పిట్టంపల్లి, పెద్దకాపర్తి, చిట్యాల బస్టాండ్ ముందు, వట్టిమర్తి నార్కట్‌పల్లి మండలంలో గోపలాయిపల్లి, ఏపి లింగోటం, కట్టంగూర్ మండలం కట్టంగూర్ టౌన్, నకిరేకల్ మండలం పద్మానగర్ జంక్షన్ తదితర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు మెండుగా జరిగే ప్రాంతాలుగా రికార్డులలో ఉన్నాయి.

**సురక్షితంగా తిరిగి రండిః**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూర్లకు బయలు దేరే వారంతా తమ ప్రాంతాలకు సుఖంగా చేరుకుని భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను తమ తమ కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని 'ప్రజాపక్షం' దిన పత్రిక ఆకాంక్షిస్తుంది. పండుగ తరువాత తమ గమ్య స్థానాలకు అంతే సుఖంగా చేరుకుని తమ తమ విధులలో చేరుకోవాలని మరస్ఫూర్తిగా ఆశిస్తున్నాం.



## క్రీడలతో మానసిక ప్రశాంతత

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన జాల నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గామంలో శనివారం జాల అండాలమ్మ వెంకట్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను టిపిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, జెపిఆర్ ఇంచార్జ్ జాల తిలక్‌రెడ్డిలు ప్రారంభించారు. జాల తిలక్‌రెడ్డి మొదటి బహుమతి రూ. 27వేలు, రెండవ బహుమతి బందెల తిరుపతయ్య రూ. 18వేలు, మూడవ బహుమతి ఇపప ప్రవీణ్‌రెడ్డి రూ. 9వేలు స్పన్సర్ చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దారుడ్యం లభిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, మర్కెట్ డైరెక్టర్ రాజు, సిపిఐ మండల కార్యదర్శి వెంకటయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వెంకటయ్య, సిసి బ్యాంక్ డైరెక్టర్ అంకులు, కిష్టయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

## అడిషనల్ ఎఎస్‌పికి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ ఇటీవల డిఎస్పి స్థాయి నుండి ఏఎస్పి స్థాయి పోలీస్‌స్టేషన్‌కు పెంచిన సందర్భంగా నూతనంగా భాద్యతలు చేపట్టిన ఏఎస్పి మౌనిక(ఐపిఎస్)ను కలిసిన ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధిఎల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి యేసయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ సహదేవుడు, కన్వీనర్ యాదగిరి, అధికార ప్రతినిధి సీతయ్య, శ్రీను, ప్రభు, సతీష్‌లు ఏఎస్పి కి పూల మొక్కను బహుకరించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మల్లేపల్లి అధ్యక్షులు సంజీవ, గుడిపల్లి మండల అధ్యక్షులు వంశీ, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ జమానత్‌లు పెట్టి కోర్టును మోసం చేసిన ముగ్గురు నిందితుల అరెస్ట్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో 2018లో జరిగిన ప్రణయ్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన బీహార్ రాష్ట్రానికి చెందిన సుభాష్‌శర్మకు బెయిల్ ఇప్పించేందుకు ముగ్గురు వ్యక్తులు నకిలి జమానత్ పత్రాలు, ఫోర్జరీ సంతకాలతో కోర్టులో సమర్పించగా విచారణ చేయగా అవి నకిలివని తేలడంతో ఆ ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 8 ఏండ్లుగా హత్యకేసులో ఉన్న సుభాష్‌శర్మ 2024లో హైకోర్టులో బెయిల్ పిటీషన్ వేయగా కోర్టు బెయిల మంజూరు చేస్తూ కోర్టులో జమానత్ అందించి బెయిల్ పొందాలని ఉత్తర్వులు జారీ చేయగా కేతేపల్లి మండం కొత్తపేటకు చెందిన వంగాల సైదులు, మాడ్గులపల్లి మండలం పాములపాడుకు చెందిన చింతచర్ల దేవయ్య, ముక్కాముల మల్లేష్‌లను సంప్రదించగా నకిలి జమానత్ ఫారాలు, స్టాంప్‌లు, పాములపాడు గ్రామ పంచాయతీ ఆఫీసు ముద్రలను తయారు చేయించి కోర్టులో జమానత్ పత్రాలు సమర్పించారు. కోర్టు ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన పోలీసులు అవి నకిలివని తేలడంతో అట్టి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ వీరబాబు, వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.



## బిజెపి పట్టణ అధ్యక్షుడిగా నరేష్



ప్రజాపక్షం/చిట్యాలః నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ శాఖ అధ్యక్షుడిగా 1వ వార్డు శివనేనిగూడెంకు చెందిన గుండాల నరేష్‌ను పార్టీ నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నల్లగొండ జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి కట్టా సుధాకర్‌రెడ్డి విడుదల చేసిన నియామక పత్రాన్ని నరేష్ శనివారం స్థానిక పత్రికా విలేకరులకు విడుదల చేశారు. నరేష్ అనేక సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. తనకు పార్టీ అప్పగించిన బాధ్యతలతో పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు పాటు పడతానని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, పార్టీ ఎన్నికల అధికారి కట్టా సుధాకర్‌రెడ్డికి ఆయన కృతజతలు తెలియజేశారు.

## బిఆర్ఎస్‌తోనే మహిళలకు ప్రాధాన్యత



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ హయంలో మహిళలకు మంచి ప్రాధాన్యత కల్పించారని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ స్థాయి నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి తదితరులున్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): మండలంలోని పల్లెర్ల గ్రామంలోని చేనేత సహకార సంఘం భవనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్ర పటానికి చేనేత నాయకులు, చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చేనేత సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ మాట్లాడుతూ నేతన్న పొదుపు పథకం, నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాలకు ఉత్తర్వులు జారీ చేసిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తండ నరసింహ గౌడ్, తాజా మాజీ వార్డు సభ్యులు సోలిపురం నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/చిట్యాలః రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. చిట్యాల పట్టణంలోని 4వ వార్డులోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆయన శనివారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన పథకాలలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ కూడా ఒకటని, మహిళా సంఘాలు క్యాంటీన్ ఏర్పాట్ల కోసం ముందుకు వస్తే ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తుందని తెలిపారు. అనంతరం పట్టణంలో తొర్పునూరి రాజు ఏర్పాటు చేసిన ఛాయ్ బిస్కట్ టి స్టాల్‌ను వీరేశం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు జమాండ్ల జయమ్మశ్రీనివాస్‌రెడ్డి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ శాఖ అధ్యక్షులు చిన్నమల్లయ్య ఉన్నారు.

## స్వర్ణకారులపై పోలీసుల వేధింపులు సరైందికాదు



ప్రజాపక్షం/కోదాడ: స్వర్ణకారులు, వెండి బంగారం వ్యాపారస్తులపై పోలీసుల వేధింపులు సరైంది కాదని విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు కొండోజు నర్సింహచారి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బులియన్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ చైతన్య సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పోరేట్ నగల షాపులు వచ్చి చిన్న, చిన్న వ్యాపారస్తులు, స్వర్ణకారులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ఎప్పుడో బ్రిటిష్ వారు పెట్టిన చట్టాలతో దొంగ బంగారం రికవరి పేరిట పోలీసులు స్వర్ణకారులను, వ్యాపారస్తులను వేధించడం మానుకోవాలన్నారు. చట్టాల్లో మార్పులు చేసి నిజంగా దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడితే అతని ఆస్తులు అమ్మి సొమ్ము రికవరి చేయాన్నారు. స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పోలోజు అంజి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాసరావు, కోదాడ నియోజకవర్గ విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ అనంతారపు బ్రహ్మం, కందుకూరి ప్రదీప్ పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఏర్పాటు అభినందనీయం



ప్రజాపక్షం/మునగాల: గ్రామాల్లో నిరుద్యోగులకు అవసరమయ్యేందుకు పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో వైవిరెడ్డి విజ్ఞాన కేంద్రాన్ని (గ్రంథాలయం) ఏర్పాటు వల్ల నిరుద్యోగ యువకులు, విద్యార్థులు ఎటు వెళ్లకుండా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. అనంతరం పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు సెల్‌ఫోన్‌ను పక్కనపెట్టి, గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటే మీరు ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ చైర్మన్ ఇమ్మడి సతీష్‌బాబు, సేకు శ్రీనివాసరావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, రాయపూడి చిన్ని, కాసర్ల కోటయ్య, కందుల కోటేశ్వరరావు, సైదులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2న జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు



ప్రజాపక్షం/కోదాడ: ఫిబ్రవరి 2వ తేదీన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025/26 సంవత్సరానికిగానూ ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి కోదాడ డివిజన్‌కు చెందిన కోదాడ పట్టణం, కోదాడ మండలం, అనంతగిరి, నడిగూడెం, చిలుకూరు, మునగాల మండలాలకు చెందిన వారు మాత్రమే నా మినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 27న జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నామినేషన్ దాఖలు చేయాలన్నారు. పోటీచేసేవారు వ్యక్తిగతంగా నామినేషన్ ఫారం తీసుకుని నింపి దాఖలు చేయాలని, అదే రోజున దరఖాస్తులను పరిశీలించి తుది జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## యువత క్రీడల్లో సత్తా చాటాలి



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మునుగోడు నియోజకవర్గం స్థాయి వాలీబాల్ లీగ్ టోర్నమెంట్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈనెల 11వ తేదీ నుండి 13 వరకు ఎస్ఎన్‌వివిఎల్ సీజన్ 2 మునుగోడు నియోజకవర్గం స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నర్రి నరసింహ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గడ్డం పెంటయ్య, దోటి జంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



ప్రజాపక్షం/ఆత్మకూర్(యం): సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ వైద్యులకు శ్రీకర హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకర హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ గోరు వెచ్చటి నీరు తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండ ల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా అలెపు ప్రసాద్, మండల అధ్యక్షులుగా బి ఎల్ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అంబటి రవి కిరణ్, మండల ప్రచార కార్యదర్శులుగా మస్కు నరేందర్, గుర్రం మల్లేష్, మండల గౌరవ సలహా దారులు సూదగాని లక్ష్మయ్య గౌడ్, వంగ శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు శ్యామ్ బాబు, నరేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జలాల్పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్‌గా డా యన్.కిషోర్ రెడ్డిని నియమించినందుకు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వై.యస్ చక్రవర్తి సంస్థ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## షేక్ ఫాతిమా జయంతి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: ముస్లిం మహిళల విద్యాభివృద్ధికి తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా ఎంతో కృషి చేశారని ముస్లిం మైనారిటీ కమిటీ మండల అధ్యక్షులు ఖాదర్ భాయ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆమె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం ఆమె ఆశయ సాధన కోసం ఆమె అడుగుజాడల్లో నడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి షేక్ యూసుఫ్, కౌన్సిలర్ బాష, మైనార్టీ నాయకులు హుస్సేన్ ఖలీమ్ భాయ్, రషీద్ రహమతుల్లా ఖాసీం, లయన్స్ క్లబ్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, రామస్వామి, పూర్ణచంద్రారెడ్డి, బుద్దారెడ్డి, నవీన్ పాల్గొన్నారు.



## కార్మిక సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దేవరాయ సురేష్

**ప్రజాపక్షం/బీబీనగర్ :** టిపిసిసి రాష్ట్ర కార్మిక ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దేవరాయ సురేష్ నునియమిస్తూ శనివారం కార్మిక లేబర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రకాష్ గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి ప్రధాన కార్యదర్శి సుజిత్ గాంధీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్మికుల హక్కుల కోసం తమ వంతు కృషి చేస్తానని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన అమలు కోసం పోరాటం నిర్వహిస్తానన్నారు. అంతే కాకుండా అంతరంగిక శాఖలో పనిచేస్తున్న ప్రతీ కార్మికుడికి కనీస వేతనం ఈఎస్ఐపిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కుడారై మహోత్సవం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని వేదాంత భజన మందిరంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వరస్వామి గోదాదేవిలకు నైవేద్యంగా వెన్నను సమర్పించే కుడారై మహోత్సవాన్ని శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారవేత్త చల్లా లక్ష్మీ కాంత్ శృతి దంపతులు ఆలయంలో జరిగిన పూజలో పాల్గొని 108 కుడారై పాయసములను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎన్ నాగరాజు, సోమ అశోక్, శ్రీనివాస్, చల్లా లక్ష్మయ్య, శీలా శంకర్, శ్రీధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం రాష్ట్ర మూడవ మహాసభలను ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక కార్మిక పోరాటాలకు నిలయమైన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని చెప్పారు. మహాసభల్లో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తిదారులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. 25న లక్షలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, గోపి పాల్గొన్నారు.



# ఖబర్దార్ బీర్లా ఐలయ్య...

### వీరభద్రస్వామి దేవాలయంలో ప్రమాణం చేస్తావా అని సవాల్

### గొంగిడి మహేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడితే ఐలయ్య గురించి పెద్ద పుస్తకమే రాయొచ్చని, ఒకప్పుడు చిట్టీలు కట్టలేని స్థితిలో నువ్వున్నది నిజం కదా అని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆరోపించారు. యాదగిరిగుట్టలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే, తన భార్య సునీతను బీర్ల ఐలయ్య ఇష్టానుసారంగా మాట్లాడారని, బీర్ల ఐలయ్యపై తీన్మార్ మల్లన్న చేసిన ఆరోపణలనే గొంగిడి సునీత రిపీట్ చేశారని తెలిపారు. బాధ్యత గల ప్రతిపక్ష నాయకురాలిగా మాట్లాడాల్సిన బాధ్యత గొంగిడి సునీతపై ఉందని, బీర్ల ఐలయ్యపై గొంగిడి సునీత చాలా హుందాగా ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూలో జంగయ్య అనే వ్యక్తి నీ వద్దకు వచ్చింది నిజం కాదని వీరభద్రస్వామి దేవాలయంలో ప్రమాణం చేస్తావా అని సవాల్ విసిరారు. జంగయ్య మార్వాడీకి 18ఎకరాలు చేసింది నిజం కాదని, సీఐ కొండల్ రావుతో మార్వాడీని బెదిరించి 10 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అక్రమ డాక్యుమెంట్లు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బొట్ల యాదగిరి, బీసు చందర్ గౌడ్, గంగుల శ్రీనివాస్, సట్టు తిరుమలేష్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ చైర్మన్లు ఇమ్మడి రాంరెడ్డి తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



**ప్రజాపక్షం/నూతనకల్:** గీత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గీత పనివారుల సంఘం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గౌడ సంఘం సభ్యులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 5400 మంది గీత కార్మికులు వివిధ ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. ప్రమాదంలో మరణించిన, వికలాంగులైన వారి కుటుంబాలకు నేటి వరకు ప్రభుత్వం నుండి అలాంటి సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.50లక్షల గీత కార్మికులు ఉంటే కేవలం 10వేల మందికి మాత్రమే రక్షణ కవచాలు అందజేశారని మిగితా వారందరికి వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 10లక్షల ఆర్థికసాయం అందించాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గీత కార్మికులు మద్దెల రాంమూర్తి, బూడిద మల్లయ్య, ఎం వెంకటచలం, సాగర్, శ్రీనివాస్, రామచంద్రు, రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ను కేంద్రం ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లేబర్ కోడ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు ఎం సాయిబాబు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల మంది నిర్మాణ కార్మికులు వివిధ వృత్తుల్లో పని చేస్తున్నారని, అలాంటి వారి సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కోడ్‌ను రాష్ట్రంలో అమలు చేయాలని చూస్తే కార్మికులు ఐక్యమై ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. వివిధ రూపాల్లో వెల్ఫేర్ బోర్డులో మార్పులు తీసుకవచ్చి బోర్డు నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానం తీసుకవచ్చి కార్మికులను అదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామ్మోహన్, గౌరవ అధ్యక్షులు రాములు, ఆర్ కోటంరాజు, శ్రీనివాస్, సోమయ్య, లక్ష్మీనారాయణ, మల్లయ్య, ఉప్పలయ్య, గాలయ్య, జంగయ్య, సాగర్, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలతో అంధకారం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మాదక ద్రవ్యాలతో జీవితం అంధకారం అవుతుందని, వాటికి దూరంగా ఉండాలని మత్తు పదార్థాల వాడకం వలన జరిగే దుష్పరిణామాల గురించి ఏబివిపి రాష్ట్ర సమితి సభ్యులు సామల అఖిల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులతో సమావేశమయి నేటి యువత స్వామి వివేకానందున్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్టేట్ యూనివర్సిటి కో కన్వీనర్ మౌనేశ్వర్, హాస్టల్స్ కన్వీనర్ గోపిచంద్, శ్రీకాంత్, నగర కార్యదర్శి కార్తిక్, హేమసుందర్ విద్యార్థులు పాల్గొన్నారు.






## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని నిదాన్‌పల్లి గ్రామానికి చెందిన నారపాక చంద్రమ్మ మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి చంద్రమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** 168కోట్లతో చేనేత అభయ హస్తం ద్వారా నేతన్నలకు పొదుపు, భద్రత, భరోసా పథకాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలపడం హర్షణీయమని సూర్యాపేట చేనేత ప ఆరిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి భిక్షం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత, జౌళి కార్మికులను ఆదుకునేందుకు నేతన్నల పొదుపు నిధి కింద 115 కోట్లు, నేతన్న భద్రతకు 9కోట్లు, నేతన్న భరోసాకు 44 కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహారావు, మల్లయ్య, శ్రీనివాస్, హరి, సాయినేత, ఆంజనేయులు, మధు, దామోదర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ దోనియాల గ్రామశాఖ అధ్యక్షుడిగా శ్రీను



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ఎంఆర్‌పిఎస్ దోనియాల గ్రామ శాఖ అధ్యక్షుడిగా అందుగుల శ్రీను మాదిగను ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఎదుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎలిమినేటి నరేష్ మాదిగ, కార్యదర్శి ఎలిమినేటి కాశయ్య, సహాయ కార్యదర్శి బూడిగ పాక అశోక్, కోశాధికారిగా మద్దిమడుగు ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులుగ ఐతపాక సురేష్, ఎలిమినేటి యాదయ్య, రాములను ఎన్నుకున్నారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎంఆర్‌పిఎస్ నాయకులకు, మండల అధ్యక్షులు ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్, పంది అనిల్, కూర సాలయ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సంతాపం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన జిల్లాల వెంకటయ్య సతీమణి సుభద్ర రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విసయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పూసబాలమణిబాలనరసింహా శనివారం గ్రామానికి చేరుకోని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట జిల్లా నాయకులు పూస బాలకిషన్, పెద్దగోని వెంకటేశం, మందడి గోపాల్‌రెడ్డి, పాదం సత్యనారాయణ, కొండం లింగారెడ్డి, మల్లం మల్లయ్య, బందారపు వెంకటేష్, జాని, రాగోలు, మహేష్, వెంకటేశ్, నరసింహా, మచ్చేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబన్న చిత్రపటానికి నివాళులు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్వాతంత్ర్య సమరయోధులు, వడ్డెర సంఘం నాయడకు ఓబన్న అని పలువురు నాయకులు అన్నా రు. శనివారం ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. వడ్డెర హక్కుల సాధనకై ఆయనను స్ఫూర్తిగా తీసుకోని ముందుకెళ్లాలన్నారు. వడ్డెర సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య, సమ్మయ్య, ప్రసాద్, రవి, శివరంజన్, శివరాత్రి సమ్మయ్య, రాములు, రాజు, ఉపేందర్, అంజయ్య, కృష్ణారావు, దుర్గాప్రసాద్, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

## ఎంపి చామలను విమర్శించే స్థాయి శ్రీధర్‌రెడ్డికి లేదు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీఆర్‌ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి అన్నారు. శనివారం ఆమె స్తానికంగా మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకుడిగా పనిచేసిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అంచెలంచెలుగా ఎదిగి ఎంపీ అయ్యారని అన్నారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు శ్రీధర్‌రెడ్డికి రాజకీయాలు అంటే ఏంటో తెలియదన్నారు. కేసీఆర్, కేటీఆర్ మెప్పు కోసం ఎంపీ చామలను విమర్శిస్తే ఊరుకోమన్నారు.

## సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని ముల్కలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ పాఠశాలలో సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు, రాధా, శిరీష, శైలజ, రాజేశ్వరి, లావణ్య, కల్పన, జికియ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి నిర్మాణానికి దాతలు సహకరించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడకు చెందిన పేద వృద్ధుడు చిన్న కృష్ణయ్య, అమ్మనాన్న లేని ఇద్దరు అమ్మాయిలు సరోజ, సుధల ఇంటి నిర్మాణానికి దాతలు సహకరించాలని ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు, సామాజికవేత్త ధీరావత్ హన్యా నాయక్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన వీరి ఇల్లు పునాది గోడ నిర్మాణం జరుగుతుందని డబ్బులు లేక ఇంటి నిర్మాణం ఆగిపోయిందని దీంతో వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, చలికాలం కావడంతో ఎక్కడ ఉండాలో అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాతలు సహకరించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.



## యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణ శివారులో గల రాయగిరి ప్రాంతంలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాలలో ప్రెషర్ డే పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి యూనిటీ గ్రూప్ ఆఫ్ కాళేజెస్ చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈనాటి యుగంలో అవలంబించవలసిన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరు కాలానికి అనుగుణంగా తల్లిదండ్రుల కృషి ఫలితంగా గొప్ప భవిష్యత్తు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూనిటీ కళాశాలల డైరెక్టర్లు పి గోవర్ధన్ రెడ్డి, బి సోమచంద్రుడు, యూనిటీ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, యూనిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత, ఏవో పి సునీత, ఉపాధ్యాయ బృందం రాజీవ్, ఇస్మాయిల్, సాహితి, అమర్నాథ్, నాగరాజు, ప్రియాంక, దివ్య, అమూల్య, పారిజాత, అహ్మద్, మహేష్, బాలరాజు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో తీసుకెల్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు



గుండగాని రాములు గౌడ్, మట్టిపల్లి శ్రీశైలం, శ్రీనివాస్, యాదగిరి, నాగయ్య, నరేష్, వెంకట్, వీరయ్య, నాగమల్లు పాల్గొన్నారు.

## ఒక రోజు మాత్రమే సువార్త స్వస్థత సభ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 12,13,14 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వల జూనియర్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన ఆశీర్వద, సువార్త, స్వస్థత సభల ఒక రోజు మాత్రమే నిర్వహిస్తున్నట్లు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దుర్గం ప్రభాకర్ తెలిపారు. శనివారం శాంతినగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకోని మూడు రోజుల నిర్వహించే సభలకు పోలీసు అధికారులు ఒక రోజుకు మాత్రమే అనుమతి ఇచ్చారని తెలిపారు. మరోసారి దేవుని చిత్తం అయితే మళ్లీ గొప్పగా దేవుని మహిమ పరచటానికి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాస్టర్లు జలగం జేమ్స్, గాబ్రియేల్, డేవిడ్ రాజు, బాలాజీ నాయక్, ప్రభాకర్, క్రిష్టోఫర్, జాన్ ప్రకాష్, రాజు, మార్క్, నాగు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు బీమా భరోసా

**ప్రజాపక్షం/మద్దిరిగూడ:** బిఆర్‌ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ప్రమాద బీమా భరోసాగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్త వల్లపు కొండల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతనికి మంజూరైన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును శనివారం హైదరాబాదులోని తన నివాసంలో కొండల్ భార్యకు అందజేశారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల మాజీ



కన్వీనర్ బచ్చు రామకృష్ణ, జిల్లా నాయకులు రామిడి వెంకటరమణారెడ్డి,చెరుకు లింగం గౌడ్, ఊరిపక్క నగేష్, అయిలి లక్ష్మీ నరసింహా, మాజీ సర్పంచులు కుంభం మాధవరెడ్డి, వల్లపు పర్వతాలు, గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లపు సైదులు యాదవ్, నాయకులు రామిడి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్‌లో సంక్రాంతి సంబురాలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సంక్రాంతి పండుగను పురస్కరించుకోని పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోగల లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు రంగురంగుల ముగ్గులను వేసి అలరించారు. ఈ కార్యక్రమానికి ఎక్సైజ్, నార్కోటిక్స్ ఎస్ఐ పర్వీన్, సహ సబ్ ఇన్‌స్పెక్టర్ లావణ్యలు హాజరై మాట్లాడారు. విద్యార్థులు పోటీతత్వంతో అనుకున్నల లక్ష్యాలను సాధించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ప్రవర్తనతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం ముగ్గు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్, వైస్ ప్రిన్సిపాల్ జిన్సి జయరాజన్, హెచ్ఎం సుజయ్ కుమార్, ఉపాద్యాయలు, పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం జరిగే శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని రామాలయ చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ మారగోని విష్ణు గౌడ్ ఉన్నారు.

## మెల్బోర్న్ సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** మెల్బోర్న్, క్రాగిబర్న్‌లో జరిగిన సంక్రాంతి సంబురాలకు మెల్బోర్న్ తెలంగాణ ఫోరం ఎంటిఎఫ్ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంటిఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా సత్కరించారు. మెల్బోర్న్ తెలంగాణ ఫోరం ఎంటిఎఫ్ ప్రెసిడెంట్ నూకల లక్ష్మీ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమ పక్షపాతి సిఎం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** చేనేత పరిశ్రమను కాపాడేందుకు కార్మికుల పక్షాన నిలిచి చేనేత పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులను మంజూరు చేసి సాహసోపేత చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్నందుకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని పోచంపల్లి పట్టణంలోని చేనేత కార్మిక సంఘాలు ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు మహిళా చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తడక రమేష్, కౌన్సిలర్ బోగ భానుమతి విష్ణు, అంకం మురళి, సూరపల్లి శ్రీనివాసు, మంగళపల్లి రాజా రమేష్, భారత భూషణ్, బొమ్మ హరిశంకర్, రుద్ర సూర్యప్రకాష్, బిట్ల గణేష్, కూరపాటి భాస్కర్, గుర్రం హేమలత, మెరుగు శశికళ, భోగ నరసింహ, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** విద్యార్థులు చదువుతో పాటు సంసృతి, సాంప్రదాయాలు, పండుగల విశిష్టతలను తెలుసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జయ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించిగా వందలాది మంది విద్యార్థినీలు పోటీల్లో పాల్గొని రంగు రంగుల రంగవల్లులను వేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చేనేతలకు అభయహస్తం పథకం అభినందనీయం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని చేనేతలకు అభయహస్తం పథకం ప్రారంభించడం అభినందనీయమని డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్ అన్నారు. ఈ సంవత్సంలో 168కట్లను విడుదల చేయడం గొప్ప విషయమన్నారు. ఈ పథకం ద్వారా చేనేత కార్మికునికి రూ.18వేలు, అనుబంధ కార్మికులకు రూ.6వేలు వారి ఖాతాల్లో జమా కావడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావుకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాపక్షం/గుండాల:** చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పథకాన్ని ఆమోదించి 165 కోట్ల నిధులు విడుదల చేయడం పట్ల శనివారం గుండాల మండల కేంద్రంలో మండల చేనేత సంఘం చైర్మన్ దుడుగ ఉప్పలయ్య ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



ఈ కార్యక్రమంలో యాదగిరి, మధు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నాంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన త్రిఫ్ట్ ఫండ్ ను చేనేత కార్మికులు ఒక వరంలాగా ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి చేనేత కార్మికులకు చేనేత భీమా, త్రిఫ్ట్ ఫండ్ ను ఏర్పాటు శుభ పరిణామం అని ఆ సంఘం నాయకులు కొని ఆడారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రోడ్ల భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు సంగెపు గణేష్ , పిల్లలమర్రి రంగయ్య, గుర్రం బిక్షమయ్య, గుర్రం శ్రీరాములు, గుర్రం భరతయ్య, గుర్రం గణేష్, గుర్రం వెంకటేశ్వర్లు, రుద్ర వెంకటేశ్వర్లు, సంగెపు లక్ష్మణ్, తిరందాస్ వెంకటేష్, సంగెపు మల్లేష్, పిల్లలమర్రి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



## మహిళల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు ఉపయోగపడతాయని మహిళా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయబాయి అన్నారు.శనివారం పట్టణంలోని 30వ వార్డులో గల హౌసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్లో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో 50 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి పండుగతో పాటు సందేశ్మాత్మకంగా వేసిన ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు విజయబాయి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యువజ న కాంగ్రెస్ టౌన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పు ప్రవీణ్ గౌడ్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పు ప్రవీణ్ గౌడ్ ,నిరంజన్ రెడ్డి ,గిరీష్ ,శంకర్ యాదవ్ ,సజ్జు తదితరులు పాల్గొన్నారు,

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం అక్కంపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో నారి మల్లయ్య(65) మృతి చెందాడు. వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం అక్కంపల్లి గ్రామానికి చెందిన మృతుడు మల్లయ్య తన ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్సెల్ పై భువనగిరికి వెళ్లి అక్కంపల్లి స్టేజి వద్దకు రాగానే వెనుక నుండి చిట్యాల వైపు వెళుతున్న కారు అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై నిర్వహించే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫడరేషన్ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు పిలుపునిచ్చారు.శనివారం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో గల ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభకు నల్లగొండ నుంచి సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించి అందరికి సమన్యాయం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలు పైన ఉందన్నారు, ఎమ్మార్పీఎస్ చేస్తున్న సామాజిక న్యాయ సాధన పోరాటానికి దేశంలోని దేశం లో ఉన్న మేధావి



వర్గం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిందని అందులో భాగంగానే ఎంఈఎఫ్ సంఘీభావం తెలియజేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫడరేషన్ నాయకులు మల్లెపాక వెంకన్న, మామిడి లింగస్వామి, వేణు, నరేష్ గట్టు మల్లన్న, బోజ్జ కిరణ్, గోపాల్, దైదవీరు, గ్యార శ్రీను ,చింత ఎల్లయ్య, జీడిమెట్ల రమేష్, మైన ఊశయ్య, బత్తుల అంజయ్య పి నాగేశ్వరరావు, పెరిక శేఖర్, లక్కపాక నగేష్, బకరం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడికి సన్మానం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** నూతనంగా బీజేపీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బండ మధుకర్‌రెడ్డిని శనివారం మండల కేంద్రంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి శివకృష్ణల ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వనం అంజయ్య, గునుగుంట్ల సాయన్న, నాయకులు కొరివి శంకర్, బటిప్ట రమేష్, రమేష్, సురేష్, లింగస్వామి, రాములు, శ్రీనివాస్, సైదులు, అజయ్, సురేష్, పున్నా రమేష్, నోముల శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కుడారై ఉత్సవం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ధనుర్మాస వేడుకల్లో భాగంగా రైల్వేకాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమంలోని శ్రీఅష్టలక్ష్మి మందిరంలో శనివారం 108గిన్నెలతో ప్రసాదాలు తయారు చేసి స్వామివారికి నివేదించారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, శ్రీనివాసబాబు, విక్రమ్, పద్మ, సీత, భవాని, కల్యాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా



**ప్రజాపక్షం/దేవరకొండ:** బిఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ భరోసా ఇచ్చారు. నేరేడుగొమ్ము మండలం పెర్వాల గ్రామానికి చెందిన గాదం నారయ్య బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల సభ్యత్వాన్ని పొందారు. నారయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నారయ్య బిఆర్ఎస్ సభ్యత్వాన్ని పొందడంతో ఆయన కుటుంబానికి బిఆర్ఎస్ బాసటగా నిలిచింది. శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి అందిన రూ. 2లక్షల బీమా చెక్కును నామిని భార్య నాగమ్మకు మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ బాలయ్య, రాములు, రాజు, కృష్ణ, బషీర్, తులసిరాం, బాలు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## హామీలను అమలు చేయాలని అడిగితే దాడులు చేస్తారా?

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే దాడులు చేస్తారా అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజిక వేత్త, డా.ర్యాకల శ్రీనివాస్ అన్నారు. భువనగిరిలో ఆ పార్టీ టిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేయడం సరైంది కాదన్నారు. పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం చాలా సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం అయితే ఉరుకునేది లేదన్నారు.

## బీర్ల ఐలయ్యను విమర్శించే అర్హత గొంగిడి సునీతకు లేదు

**ప్రజాపక్షం/మోటకొండూర్:** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను విమర్శించే అర్హత గొంగిడి సునితకు లేదని, అనవసరమైన అసత్య ఆరోపణలు మానుకోవాలని ఆత్మకూరు ఎం సింగిల్ విండో వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్ అన్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ గతంలో భూదందాలు చేసింది ఎవరో అందరికి తెలుసని, నిజాయితీగా నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సాగు నీరు అందిస్తూ ప్రజల ఆదరణ పోందుతుంటే తట్టుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గతంలో బీర్ల అయిలయ్య తపాస్పల్లి నీల్లు ఆలేరు నియోజక వర్గానికి తీసుకోస్తే రాజకీయం చేయను, కేసిఆర్‌ను టికెట్ అడుగనని శపథం చేసిన మాటలు మర్చిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. బిసి బిడ్డలు ఎదిగితే తట్టుకోలేక పోతున్నారని అన్నారు.

## బిజెపి వలిగొండ మండల అధ్యక్షుడిగా బోళ్ల సుదర్శన్



**ప్రజాపక్షం/వలిగొండ :** బిజెపి వలిగొండ మండల పార్టీ అధ్యక్షునిగా రెండోసారి బోళ్ళ సుదర్శన్‌ని జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియమించారు. సుదర్శన్ మాట్లాడుతూ తనను మరోసారి అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌కి , జిల్లాలోని, మండలంలోని రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులకు, బూత్ అధ్యక్షులకు పార్టీ సీనియర్ నాయకులకు క్రియాశీలక సభ్యులకు కార్యకర్త బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ ఎదుగుదలకు తన వంతు కృషిని అందిస్తానని పత్రిక ముఖంగా తెలియజేశారు.

## ప్రతిభను చాటాలి

**ప్రజాపక్షం /శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన క్రీడాకారులకు గ్రామంలోని నిమ్మనగోటి బ్రదర్స్ క్రీడా దుస్తులను గ్రామానికి చెందిన నోముల సుధీర్ జ్ఞాపకార్థంగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మనగొట్టి బ్రదర్స్ పరమేష్,వెంకట్ నాగార్జున,నరేష్ మాట్లాడుతూ గ్రామంలోని క్రీడాకారులు జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విధంగా నిరంతరం సాధన చేయాలని క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.



## విద్యార్థుల విహారయాత్ర

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విహారయాత్రకు బయలుదేరారు.



విద్యార్థులను మేడారం, లక్నవరం, రామప్ప గుడి, వేయి స్థంభాల దేవాలయం, భద్రకాళి ఆలయంలను సందర్శించారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయులు డి.వెం కన్న, ఉపాధ్యాయులు సిహెచ్ స్వామి, డి.రవి, ఎ.వరప్రసాద్, ఎ.శ్రీనివాస చారి, పి.వెంకటేశం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల జాబితా తయారీ ప్రక్రియ వేగవంతం

## వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. . ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌తో డేటాను సక్రమంగా పరిశీలించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ విజయలక్ష్మి , జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమా రాణి, డిఎస్‌ఓ కిష్టయ్య, గృహ నిర్మాణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు మండలంలోని బోర్ నరసాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా లక్ష్మి నర్సయ్య దశదినకర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మంగపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ఎస్‌టి సెల్ మండలాధ్యక్షుడు చాద మల్లయ్య, బోర్ నర్సాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పందిరి మోహన్, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ గంగినేని శేషగిరి, ఎంపెల్లి వీరస్వామి, కస్ప ముకుందం, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న భరోసా పథకంతో చేనేత కార్మికుల్లో వెలుగు

## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్

**ప్రజాపక్షం/ కమలాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నేత కార్మికుల స్థితిగతులను అర్థం చేసుకొని నేతన్న భరోసా, నేతన్న పొదుపు, నేతన్న భీమా అనే మూడు పథకాలకు శ్రీకారం చుట్టి 168 కోట్ల నిధులను కేటాయించడందో చేనేత కార్మికులలో కళ్ళల్లో వెలుగులు నిండాయని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్ అన్నారు. ఇందుకు చేనేత కార్మికుల పక్షాన మన సిఎం రేవంత్ రెడ్డి, చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చేనేత జౌళి శాఖ డైరెక్టర్ శైలజ రామయ్యర్ కి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ , రాష్ట్ర కాంగ్రెస్ కో ఆర్డినేటర్ తవుటం రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులతో కలిసి పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాలతో చేనేత కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమా చెల్లించడం జరుగుతుందని, ప్రతి చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు, సహాయకునికి 6వేల రూపాయలు ఇంటెన్సివ్ కింద చెల్లించడం జరుగుతుంది. చేనేత సంఘాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు చెల్లించబడడం వలన సంఘాలు మరింత బలోపేతం చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం మేనేజర్ సామాల దామోదర్, నామని రమేష్, చేరాల కిషన్, మహేశ్వర్, రాజమౌళి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఏకశిల డిజి స్కూల్‌లో రంగోలి సంబురాలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ శివనగర్‌లోని ఏకశిల డీజీ స్కూల్ లో శనివారం రంగోలి ముగ్గుల పోటీలు ఎంతో ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి పిల్లలకు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పిల్లలు వేసిన ముగ్గులు చూసి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సకల జనులకు సంబరాన్ని అందించే పండుగ. ఇది రైతులకు వారి పంట చేతికి వచ్చి, ఆ కుటుంబం అంత ధాన్యపు సిరులతో కళ కళలాడే పండుగ అని, ప్రతీ ఇల్లు ఈ సందర్భంలో పిండి వంటలతో నిండా ముగ్గులతో అలంకరించి ఆనందిస్తారని, హరిదాసులు కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గొబ్బెమ్మలు పాటలతో అన్ని ప్రాంతాలు అందరిని సంతోషాలతో నింపుతాయి అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు వేసిన రంగు రంగులతో అలరించిన ముగ్గులను తిలకించి, వారికీ బహుమతులు అందజేసారు. పిల్లలు అందరూ సాంప్రదాయ దుస్తులతో పాఠశాల ప్రాంగణం అంత కళకళలాడే సందడి చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆదివాసీ హక్కుల సాధనకు ఉద్యమించాలి



**ప్రజాపక్షం/కొత్తగూడ:** ప్రభుత్వాలు మారినా ఆదివాసీలు అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురవుతున్నారని, ఆదివాసీల హక్కుల సధనకై ఉద్యమించాలని తుడుందెబ్బ రాష్ట్ర కోకనీవనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఈనెల 23న ఉదయం హన్మకొండ గిరిజన భవన్‌లో మహాసభ జరుగుతుందని, ఉమ్మడి వరంగల్ జిల్లా తుండుదెబ్బ నాయకులు పార్టీలకు అతీతంగా అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్లు కుంజ నర్సింగరావు, వాసం రవి,అలెం జంపయ్య, మండల కన్వీనర్ ఈక విజయ్‌కుమార కోకన్వీనర్ వజ్జ రవి, సిద్దబోయిన లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ కోణంలో వైద్య సేవలు అందించాలి

## రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీందర్ నాయక్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యం పేదలకు మానవీయ కోణంలో వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీందర్ నాయక్ సూచించారు. శనివారం ఆయన హనుమకొండలోని రోహిణి హాస్పిటల్, ఏకశిలా హాస్పిటల్స్ లను డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో క్యాజువాలిటీ, ఐసీయూ,వార్డులను సందర్శించి సేవలను పరిశీలించడంతో పాటుగా చికిత్స తీసుకుంటున్న వారిని, ,సహాయకులను సేవలు అందుతున్నటువంటి తీరును అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీలో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ని పరిశీలించారు. ప్రతి ఒక్కరూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి హాస్పిటల్లో వారు అందిస్తున్నటువంటి సేవలు, వాటికి సంబంధించినటువంటి ఫీజులు, అలాగే డాక్టర్ల వివరాలను హాస్పిటల్లో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. ముఖ్యంగా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ,ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ పద్ధతులను తప్పకుండా పాటించాలన్నారు.పేషెంట్స్, వారి సహాయకులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. అలాగే అందిస్తున్నటువంటి చికిత్స ,పురోగతిని వారి సహాయకులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, డెమో కె.అశోక్ రెడ్డి, విప్లవ కుమార్ తదతిరులు పాల్గొన్నారు.

# వడ్డె ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

## జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిథి:** వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో కొనియాడారు. శనివారం కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడిన తరగతుల అదికారి చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఓబన్న విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నరసింహస్వామి, జెడ్పి సిఇఓ పురుషోత్తం, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస రావు, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు గుంజె హన్మంతు, జిల్లా నాయకులు, అధికారులు, బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సైన్సు ఫెయిర్‌కు ఎంపికైన ఏకశిలా విద్యార్థులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఏకశిలా విద్యాసంస్థల విద్యార్థులు స్టేట్ లెవెల్ సైన్సు ఫెయిర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లా నుంచి ఎంపికైన రెండు ప్రాజెక్టులు కూడా ఏకశిలా విద్యాసంస్థలవె కావడం గర్వకారణం అని అన్నారు. తమ ఏకశిలా విద్యార్థినీ విద్యార్థులు కేవలం విద్యనే కాకుండా సైన్స్, సాంస్కృతిక, క్రీడా రంగాలలో ఆల్రౌండ్, అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలియజేశారు. అలాగే తీయ స్థాయికి ఎంపిక అయిన ఇన్స్పైర్ 2024 విజేత కే.జస్సి ఏకశిలా ఈ టెక్నో స్కూల్, పున్నెలులో ఎనిమిదవ తరగతి చదువుతుండగా గైడ్ టీచర్ జి రమేష్ ఆధ్వర్యంలో ఎ గ్లోవ్(చేతి తొడుగు)ఫర్‌ఉమెన్ ప్రొడక్షన్ ప్రాజెక్ట్‌లో ఎంపికయ్యారు.

# విద్యుత్ షాకుకు గురై మూగజీవాలు మృతి

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** విద్యుత్ షాకుకు గురై రెండు మూగజీవాలు మృతి చెందాయి. వెంకటాపూర్ మండల కేంద్రంలో కేశవాపూర్ గ్రామంలో పల్లవేని రవి తన వ్యవసాయ నిమిత్తం ఎడ్ల బండిలో వెళ్తుండగా బూచి కుంట దగ్గర్లో శనివారం తన యొక్క 2 ఎడ్లకు విద్యుత్ తీగలు తాకడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మరణించడం జరిగింది. తాను ప్రాణంగా పెంచుకున్న ఎడ్లు మరణించడంతో పల్లవేని రవి తీవ్ర మనస్థాపానికి గురి అయినాడు. సదరు విషయమై అధికారులు స్పందించి అట్టి అమర్చిన తీగలను వెంటనే వేరే వైపుకు మార్చాలని అక్కడున్న గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

**ప్రజాపక్షం/దంతాలపల్లి:** స్పర్శలేని మొద్దు బారినమచ్చలు ఉన్న వారిని మొదటి దశలో గుర్తించినట్లయితే వారికి అంగవైకల్యం రాకుండా కాపడవచ్చునని ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి కవిత అన్నారు.శనివారం ప్రాథమిక అరోగ్యకేంద్రం పరిదిలో గత నెలలో ఇంటింటికి నిర్వహించిన సర్వేలో భగంగా కుష్టు వ్యాదిగ్రస్తుల గుర్తింపు శిభిరంలో డిపిఎంఓ వనాకర్ రెడ్డి,ఆద్వర్యంలో దంతాలపల్లి,నర్సింహులపేట మండలలకు చెందిన 22 మందిని పరిక్షించారు.దానిలో ఇద్దరిని కుష్టు వ్యాదిగ్రస్తులుగా గుర్తించి వా రికి ఉచితంగా బహుళ ఔషధ చికిత్స మందులు పంపిణి చేశారు. సూపర్‌వేజర్ బీమా నాయక్,సుజాత,హెల్త్ అసిస్టెంట్‌మిటకోలసత్యానారయణ,శ్రీనివాస్,ఆశాకర్యకర్తలుపాల్గోన్నారు.